ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 23.06.2024 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలో వరదల వల్ల తలెత్తె పరిస్థితులను ఎదుర్కోవడానికి ప్రభుత్వం సంసిద్ధతను సమీక్షించేందుకు గాను కేంద్రహోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా అధ్యక్షతన న్యూఢిల్లీలో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది.
2. రేపటి నుంచి 18వ లోక్‌సభ తొలి సమావేశాలు ప్రారంభమవుతాయి. ఈ సమావేశాల్లో కొత్తగా ఎన్నికైన సభ్యులు ప్రమాణ స్వీకారం చేస్తారు.
3. ఛత్తీస్ గఢ్ లో ఈరోజు జరిగిన పేలుడులో కోబ్రా దళానికి చెందిన ఇద్దరు జవాన్లు మరణించారు.
4. నీట్(యూజీ) పరీక్షలో జరిగిన పేపర్ లీకేజీకి సంబంధించి విద్యాశాఖ చేసిన ఫిర్యాదు మేరకు కేంద్ర దర్యాప్తు సంస్థ(సీబీఐ) FIR నమోదు చేసింది.

**SHAH-FLOOD:** దేశంలో వరదల వల్ల తలెత్తె పరిస్థితులను ఎదుర్కోవడానికి ప్రభుత్వం సంసిద్ధతను సమీక్షించేందుకు గాను కేంద్రహోం , సహకార శాఖ మంత్రి అమిత్ షా అధ్యక్షతన న్యూఢిల్లీలో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ , హోం వ్యవహారాల సహాయ మంత్రి నిత్యానందరాయ్, తదితర మంత్రిత్వ శాఖలు , కేంద్రప్రభుత్వపు పలు విభాగాల కార్యదర్శులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సిక్కిం మణిపూర్ లో ఇటీవల వచ్చిన వరదలపై సవివరమైన అధ్యయనం చేసి సంబంధిత శాఖలు హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖకు నివేదిక సమర్పించాలని ఆదేశించారు . ఈశాన్య ప్రాంతంలో కనీసం 50 పెద్ద చెరువులు నిర్మించాలని బ్రహ్మపుత్ర నది జలాలను మ ళ్లించి ఈ చెరువుల్లో నిలువ చేయగలుగుతామని ఆయన తెలియజేశారు. దీనివల్ల వ్యవసాయం సేద్యపు నీరు పర్యాటక రంగానికి అభివృద్ధికి సహాయపడుతుందని ఆయన చెప్పారు. ఒక్క వ్యక్తి ప్రాణ నష్టం కూడా జరగకూడదని , జీరో క్యాజువల్టీ పైఖరి ద్వారా విపత్తు నిర్వహణ చర్యలు అమలు చేస్తున్నామని ఈ సందర్భంగా చెప్పారు. మంచు ఖండాలు కరిగిపోవడంతో వచ్చే ఆకస్మిక వరదల పరిస్థితిని ఎదుర్కొనేందుకు ఏర్పాట్లను కూడా ఆయన

సమీక్షించారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇచ్చే ఉపగ్రహ చిత్రాలను గరిష్టంగా ఉపయోగించుకుని , వరదలు నీటి నిర్వహణ జరపాలని ఆయన సూచించారు . రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలు జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ వరద నిర్వహణ కోసం ఇచ్చే సూచనలను అమలు చేయాలని ఆయన చెప్పారు . వరదలను గురించి సూచనలు చేసేందుకు అవసరమైన సా మాగ్రిని ఎల్లప్పుడూ సన్నద్ధంగా ఉంచుకోవాలని ఆయన భారత వాతావరణ శాఖకు కేంద్ర జల సంఘానికి తెలియచేశారు. అన్ని ప్రధాన ఆనకట్టల్లో వరద గట్ల మరమ్మతులు చేపట్టి , అవి ఉపయోగంలో ఉండేలాగా చూడాలని కేంద్ర జల సంఘంలో వరద పర్యవేక్షణ కేంద్రాలను అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం నడిపించాలని కూడా కేంద్ర హోం మంత్రి ఆదేశించారు. వరదల మెరుగైన నిర్వహణ కోసం నదుల్లో నీటిమట్టం పెరిగే ముందస్తు సూచనల వ్యవస్థను మెరుగుపరచాలని కూడా ఆయన చెప్పారు . జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ అడవుల్లో మంటలు వ్యాపించకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు . ఎప్పటికప్పుడు ఎండుటాకులు తొలగించి స్థానికులతో కలిసి ఫైర్ డ్రిల్ నిర్వహించాలని ఆయన ఆదేశించారు. పిడుగుపాటు ప్రమాదం ఉన్న ప్రాంతాలలో ప్రజలకు సరైన సమాచారాన్ని ఎస్ఎంఎస్ లు టీవీ ఎఫ్ఎం రేడియో ఇతర మాధ్యమాల ద్వారా తెలియచేయాలని కూడా ఆయన చెప్పారు . వివిధ శాఖలు అభివృద్ధి పరిచిన వాతావరణ వర్షపాత వరద హెచ్చరిక సంబంధిత యాప్లను సమీకృతం చేయాలని కూడా అమిత్ షా సూచించారు. **(NSD)**

**PARLIAMENT:** రేపటి నుంచి 18వ లోక్‌సభ తొలి సమావేశాలు ప్రారంభమవుతాయి. ఈ సమావేశాల్లో కొత్తగా ఎన్నికైన సభ్యులు ప్రమాణ స్వీకారం చేస్తారు. ప్రొటెం స్పీకర్‌గా నియమితులైన బీజేపీ సీనియర్ ఎంపీ భర్తృహరి మహతాబ్.. కొత్తగా ఎన్నికైన సభ్యులతో ప్రమాణం చేయిస్తారు. కొత్త లోక్‌సభ స్పీకర్ ఎన్నిక ఈ నెల 26న జరుగుతుంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 27న పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. అదేరోజున రాజ్యసభ సమావేశాలు ప్రారంభమవుతాయి. వచ్చే నెల 3వ తేదీతో పార్లమెంట్ సమావేశాలు ముగుస్తాయి. కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత పార్లమెంట్ సమావేశం కావడం ఇదే మొదటిసారి. **(NSD)**

**CHHATTISGARH-BLAST:** ఛత్తీస్ గఢ్ లోని సుక్మా జిల్లాలో ఈరోజు ఒక పేలుడులో కోబ్రా దళానికి చెందిన ఇద్దరు జవాన్లు మరణించారు. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో కామాండో బెటాలియన్ ఫర్ రిసోల్యూట్

యాక్షన్ (కోబ్రా) దళాలు సిల్గర్ క్యాంప్ దిశగా వెడుతుండగా ఈ పేలుడు జరిగిందని పోలీసులు తెలియజేశారు . ఈ క్యాంపు జగ డోనగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉంది. కోబ్రా దళానికి చెందిన సిబ్బంది ఒక మోటార్ సైకిల్ ఒక ట్రక్ లో ప్రయాణిస్తుండగా పేలుడు జరిగిందని బస్తర్ పోలీసులు తెలియజేశారు. మరిన్ని వివరాలు అందవలసి ఉంది. **(NSD)**

**CBI-NEET EXAM:** నీట్ (యూజీ) పరీక్షలో జరిగిన పేపర్ లీకేజీకి సంబంధించి విద్యాశాఖ చేసిన ఫిర్యాదు మేరకు కేంద్ర దర్యాప్తు సంస్థ(సీబీఐ) FIR నమోదు చేసింది. ఈ అంశానికి సంబంధించి దేశవ్యాప్తంగా నమోదైన అన్ని కేసులను పరిశీలిస్తున్నట్టు, ఈ కుట్రను ఛేదించేందుకు సమగ్ర దర్యాప్తు చేపట్టినట్టు సీబీఐ తెలిపింది. గత నెల 5న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ( NTA) నీట్(యూజీ) పరీక్షను నిర్వహించింది. 23 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ పరీక్షలో అక్రమాలు , మోసపూరిత చర్యలు, మాల్ ప్రాక్టీస్ వంటి అవకతవకలు జరిగాయని దేశవ్యాప్తంగా పలు చోట్ల కేసులు నమోదయ్యాయి. కాగా , గ్రేస్ మార్కులు పొందిన 15 వందల 63 మంది విద్యార్థులకు ఈరోజు పునఃపరీక్ష జరుగుతోంది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఉన్నత స్థాయి కమిటీ నివేదికపై సుప్రీంకోర్టు పరిశీలన ప్రకారం పునఃపరీక్ష నిర్ణయం తీసుకున్నట్లు , గ్రేస్ మార్కులను రద్దు చేస్తున్నట్లు NTA తెలిపింది. ఈ అక్రమాలపై దర్యాప్తు జరిపేందుకు CBI ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసింది. స్థానిక పోలీసులు కేసులు నమోదు చేసిన పాట్నా , గోధ్రాకి CBI బృందాలను తరలించారు. కొన్ని రాష్ట్రాలలో అక్కడక్కడా అక్రమాలు జరిగాయని తెలియరాగా విద్యామంత్రిత్వ శాఖ సమగ్ర విచారణ జరపవలసిందిగా CBIని కోరింది. నెరపూరితమైన కుట్ర, మోసం, సాక్ష్యాధారాల ధ్వంసంతో సహా అభ్యర్థులూ, సంస్థలు దళారులు అనేక నేరాలకు పాల్పడ్డారని ఆరోపణలు వచ్చాయి. **(NSD)**

**JHARKHAND-BJP MEETING:** జార్ఖండ్లో అవినీతితో కూడుకున్న ఝార్ఖండ్ ముక్తి మోర్చా నేతృత్వంలోని సంకీర్ణాన్ని ఓడించి భారతీయ జనతా పార్టీ జార్ఖండ్లో తదుపరి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కేంద్ర మంత్రి బిజెపి ఎన్నికల ఇంచార్జ్ శివరాజ్ సింగ్ చౌహాన్ తెలియజేశారు. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మతో కలిసి శివరాజ్ సింగ్ చౌహన్ ఈరోజు పార్టీ నాయకులు ఎమ్మెల్యేలు , ఎంపీలు పార్టీ కార్యకర్తలతో రాంచీలో సమావేశం జరిపి ఈ ఏడాది చివర్లో జార్ఖండ్లో జరగనున్న శాసనసభ ఎన్నికలకు వ్యూహాల గురించి చర్చించారు. ఇటీవల జరిగిన లోక్సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఝార్ఖండ్లో గొప్ప విజయం సాధించిందని శాసనసభ ఎన్నికల్లో కూడా అదే ప్రదర్శన కనబరచాలని చోహన్ చెప్పారు. జార్ఖండ్లో లోక్సభ ఎన్నికల్లో బిజెపి 8 స్థానాలు గెలుచుకోగా మిత్రపక్షం అఖిల ఝార్ఖండ్ స్టూడెంట్ యూనియన్ పార్టీ ఒక స్థానం గెలుచుకుంది. **(NSD)**

**PRAHLAD- ISRO:** పునర్వినియోగానికి అవకాశం ఉండే ల్యాండింగ్ వాహనం పుష్పక్ తుది ప్రయోగ పరీక్షను విజయవంతంగా పూర్తి చేసినందుకు నూతన పునర్వినియోగ ఇన్ ధన మంత్రి ప్రహ్లాద జోషి భారత అంతరిక్ష పరిశోధన సంస్థకు అభినందనలు తెలియజేశారు . ఇస్రో సృజనాత్మకత కోసం అవిశ్రాంతంగా చేస్తున్న కృషి వల్ల భారత్ అంతరిక్ష అన్వేషణలో కొత్త వ్యక్తులకు చేరుకుంటుందని , ప్రహ్లాద చూసి సోషల్ మీడియాలో పేర్కొన్నారు. ఈ ప్రయోగం విజయవంతం కావడం పట్ల యావత్ దేశం గర్విస్తోందని ప్రహ్లాద జోషి అన్నారు. **(NSD)**

**KOLKATA-STF ARREST:** పశ్చిమ బెంగాల్లోని వర్తమాన జిల్లాలో బాంగ్లాదేశ్ కి చెందిన ఉగ్రవాదులతో సంబంధం ఉందన్న ఆరోపణలపై ఒక కాలేజ్ విద్యార్థిని మరో ఐదుగురిని ప్రత్యేక టాస్క్ ఫోర్స్ అరెస్టు చేసింది. వర్తమానం జిల్లాలోని పనాగడ ప్రాంతంలో వారిని నిర్బంధించినట్లు పశ్చిమ బెంగాల్ పోలీసులు తెలియజేశారు. రెండవ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విద్యార్థిని ఇంటి నుంచి అరెస్టు చేశామని , బంగ్లాదేశ్ లో నిషిద్ధ ఇస్లాం తీవ్రవాద సంస్థ సహదేత్మాతో అతనికి సంబంధాలు ఉన్నట్లు తెలిసిందని పోలీస్ అధికారి ఒకరు తెలియచేశారు. విద్యార్థిని ప్రశ్నించగా తెలిసిన సమాచారం ప్రకారం ప్రత్యేక టాస్క్ ఫోర్స్ పోలీసులు మరో ఐదుగురిని అరెస్టు చేశారు . అరెస్ట్ అయిన వ్యక్తులు పశ్చిమ పూర్వ వర్ధమాన్ జిల్లాల్లో యువకులను ఉగ్రవాద సంస్థలు చేర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారని తెలుస్తోంది. అరెస్ట్ చేసిన వారిని దుర్గాపూర్ కోర్టులో 14రోజుల ప్రత్యేక పోలీస్ కస్టడీ కి పంపారు. **(NSD)**

**OLYMPIC DAY:** అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవ సందర్భంగా కేంద్ర క్రీడలు , యువజన వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా శుభాకాంక్షలు తెలిపారు. ఐక్యతను , శాంతిని పెంపొందించడంలో క్రీడలు శక్తివంతమైనవని, ప్రతి ఒక్కరూ క్రీడా సంబరాలు జరుపుకోవాలని సోషల్ మీడియా పోస్ట్ లో పేర్కొన్నారు. క్రీడారంగంలో రాణిస్తున్న క్రీడాకారుల పట్టుదల , అంకితభావాన్ని, సాధించిన విజయాలను ఆయన ప్రశంసించారు. 2024 పారిస్ ఒలింపిక్స్ కు సిద్ధమవుతున్న క్రీడాకారులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

**T20 WC MATCH :** ఐసీసీ ప్రపంచ కప్ టీ 20 క్రికెట్ పోటీలో ఈరోజు జరిగే సూపర్ ఎయిట్ మ్యాచ్ లో అమెరికా ఇంగ్లాండ్ తో తలపడుతుంది. ఈ మ్యాచ్ ఈ రాత్రి 8 గంటలకు బ్రిడ్జి టౌన్ లో జరుగుతుంది. **(NSD)**

**SHAH-FLOOD:** During the meeting, Mr. Shah directed the concerned departments to conduct a detailed study of the recent floods in Sikkim and Manipur and submit a report to the Ministry of Home

Affairs. He said, at least 50 large ponds in the Northeast should be constructed so that the water of the Brahmaputra River could be diverted and stored in those ponds. He said, this will help agriculture, irrigation and tourism benefiting the local economy. Mr. Shah said that under the leadership of Prime Minister Narendra Modi, country's disaster management is moving forward with a zero casualty approach. Mr. Shah also reviewed the preparations to deal with Glacial Lake Outburst Flood. He also emphasized on optimum use of satellite imagery provided by the Indian Space Research Organization by various agencies for flood and water management. Home Minister appealed to the States and Union Territories to timely implement the advisories issued by National Disaster Management Authority for flood management. He directed the India Meteorological Department and the Central Water Commission to complete the process of recalibrating all the equipment used in flood forecast. He also directed to ensure that floodgates of all the major dams are in good condition. He said that the flood monitoring centres of the CWC should be in accordance with country's requirements and of international standards. He directed that efforts should be made to upgrade forecast system of water level of rivers for better flood management. The Home Minister also instructed the NDMA and the Ministry of Environment, Forest and Climate Change to take precautionary measures to prevent incidents of forest fire. He stressed the need to regularly create fire lines, remove dry leaves and conduct mock drills from time to time with local residents and forest personnel. He directed that the IMD’s alerts regarding lightning strikes should be disseminated to the public through SMS, TV, FM radio and other mediums. He emphasized on the need to integrate weather, rainfall and flood warning related apps developed by various departments. Union Minister for Jal Shakti CR Paatil, Minister of State for Home Affairs Nityanand Rai, Union Home Secretary, Secretaries of various Ministries and Departments and senior officials attended the meeting.

**REV CHHATTISGARH-BLAST:** In Chhattisgarh, two jawans of the were killed in an improvised explosive device (IED) blast Sukma district today. Police sources said, the incident took place at around 3 pm when the security personnel were advancing from Silger camp towards Teklagudam camp. Both camps come under the Jagadonga police station area. According to a statement issued by Bastar police the personnel of 201 CoBRA battalion were moving on a motorcycle and a truck when the blast took place. Details are awaited.

**CBI-NEET EXAM:** CBI has registered FIR and started investigation in connection with alleged paper leak in the NEET-UG examination. According to the CBI sources, the FIR was registered on the complaint of Director of the Department of Higher Education, Ministry of Education. Special teams have been formed by the CBI to investigate the matter. Special CBI teams are being sent to Patna and Godhra where local police cases have been registered. The allegations in the FIR states that the NEET-(UG) 2024 Examination was conducted by the National Testing Agency (NTA) on 5th of last month and over 23 lakh candidates appeared in the examination. The complaint also states that certain isolated incidents occurred in a few states during the conduct of the NEET(UG) 2024 examination. The Education Ministry has requested the CBI to conduct a comprehensive investigation into the entire gamut of alleged irregularities. It includes conspiracy, cheating, impersonation, breach of trust, and destruction of evidence by candidates, institutes, and middlemen, including attempted irregularities. The Ministry has also requested the CBI for investigating the role of public servants connected with the conduct of the examination. CBI is also taking steps to take over the cases filed across the country in the matter for comprehensive probe and unearthing larger conspiracy. Yesterday, the Ministry of Education has entrusted the matter of alleged irregularities in NEET (UG) Examination 2024 to CBI for comprehensive investigation.

**PARLIAMENT**: The first session of 18th Lok Sabha will begin from tomorrow. During the session, the oath and affirmation of newly elected members will take place. This will be the first session after formation of new government at Centre. Senior BJP MP Bhartruhari Mahtab, who has been appointed as Protem Speaker, will administer oath to the newly elected Lok Sabha MPs. The election of the new Lok Sabha Speaker will be held on the 26th of this month. President Droupadi Murmu will address the joint sitting of the Lok Sabha and the Rajya Sabha on the 27th of June. The session of the Rajya Sabha will commence on the 27th of this month. The Parliament session will conclude on the 3rd of next month. NSD—9

**JHARKHAND-BJP MEETING:** Union Minister and BJPs election in-charge for Jharkhand, Shivraj Singh Chouhan said that the BJP will form the next government in the state by uprooting the "corrupt" JMM-led coalition from power. Mr. Shivraj and Assam Chief Minister Himanta Biswa Sarma, who is BJP's election co-incharge for Jharkhand, held a meeting with party leaders, MLAs, MPs, and workers in Ranchi to prepare strategies for the assembly elections in the state due later this year. Mr. Shivraj said the BJP had an outstanding performance in the recently concluded Lok Sabha polls in Jharkhand where it won eight seats and its ally AJSU Party bagged one. He said the party had a lead in 52 of the 81 assembly seats in the parliamentary polls. He said the state played an important role in securing the third term of Prime Minister Narendra Modi.

**PRAHLAD- ISRO:** Union Minister of New and Renewable Energy, Prahlad Joshi has lauded the effort of Indian Space Research Organisation, ISRO for completing the final trial of the Reusable Landing Vehicle PUSHPAK today. In a social media post mentioned to ISRO, Mr. Joshi said that ISRO's relentless pursuit of innovation continues to propel India to new heights in space exploration. He added that it is a proud moment for the nation.

**REV KOLKATA-STF ARREST:** The Special Task Force of West Bengal Police has arrested a college student and detained five others from Panagarh area in Paschim Bardhaman district for their alleged links with a Bangladesh-based terror outfit. A senior officer said in Kolkat today, the youth, a second-year Computer Science student, was picked up from his Panagarh residence last evening for his alleged links with banned Islamist organisation Shahadat-e al Hiqma of Bangladesh. Based on inputs provided by him during his interrogation, STF sleuths nabbed five more persons from Nababghat area in the same district. The officer said, the arrested person was trying to recruit youths from Paschim and Purba Bardhaman districts for the terror outfit. A case has been filed against the arrested youth under UAPA and several clauses of IPC and he has been sent to 14-day STF custody by Durgapur ACJM court.

**OLYMPIC DAY**: Youth Affairs and Sports Minister Dr. Mansukh Mandaviya extended his greetings of the International Olympic Day. In a social media post, He called upon everyone to celebrate the power of sports in promoting unity and peace. Dr. Mandaviya further hailed all athletes for their passion, commitment and achievements in the field of sports. The Minister further extended his best wishes to the athletes as they prepare for the Paris Olympics 2024.NSD---6